



నరసరావుపేట పట్టాభిరామ స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన పందిర్లు

శ్రీరామ జయజయరామ



శ్రీ పట్టాభిరామ స్వామి, సీతాదేవి

జిల్లా అంతటా నేడే నవమి వేడుకలు

కల్యాణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

నరసరావుపేట, ఏప్రిల్ 16: శ్రీరామ.. జయజయరామ అంటూ భక్తులు నవమి వేడుకలకు సిద్ధమయ్యారు. బుధవారం వాడవాడలా శ్రీరామనవమి వేడుకలకు విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. ఆలయాలతో పాటు కూడళ్లలో ఏర్పాటు చేసిన పందిళ్లను విద్యుత్ దీపాలు, మామిడాకులు, అరటి బోదెలు, పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీసీతారాముల కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఆంజనేయస్వామి దేవాలయాల్లో కూడా సీతారామ కల్యాణోత్సవాలను నిర్వహించనున్నారు. జిల్లా అంతటా కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకోసం భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. పల్లెలు.. పట్టణాల్లో వేడుకల కోసం ఏర్పాటు చేసిన పందిళ్లు, రామాలయాలు భక్తిపారవశ్యంతో మారుమోగిపోతున్నాయి. గుంటూరు, బాపట్ల, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో నవమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. సీతారాముల కల్యాణానికి మహిళలు తలంబ్రాలు సిద్ధం చేశారు.

తెనాలిలో అంగరంగ వైభవంగా..

అపర భద్రాద్రిగా వినతికెక్కిన తెనాలిలో వైభవంగా నవమి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. పట్టణంలోని మెయిన్ రోడ్డు మొత్తం గాడిబావి సెంటర్ నుంచి గాంధీ చౌక్ వరకు చలువ పందిళ్లతో తీర్చిదిద్దారు. గాడిబావి సెంటర్‌లోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని కల్యాణం కోసం ముస్తాబు చేశారు. 1919లో బ్రిటీష్ ప్రభుత్వం నవమి పూజలకు అంగీకరించకపోవడంతో గ్రామస్తులంతా కలిసి రాత్రికి రాత్రి చిన్న ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దీంతో దొంగరాముని గుడిగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. భద్రాచలంలో ఉన్న విధంగా ఇక్కడ శ్రీసీతారామ చంద్రులు ఒకేశిలపై ఉండటం విశేషం. క్రమేణా ఆలయాన్ని అభివృద్ధి చేసి ప్రతిఏటా ఉగాది నుంచి నవమి వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 92 ఏళ్లుగా ఈ మందిరంలో ఉత్సవాలు చేస్తున్నారు. ఇక పట్టణంలోని పలు రామాలయాల వద్ద చలువ పందిళ్లు వేసి కమిటీల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

తలంబ్రాలు సిద్ధం చేసిన మహిళలు





అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ బిందుమాదవ్

జీవితాలు నాశనం చేసుకోవద్దు

- ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి
- గొట్టిపాళ్ల సదస్సులో ఎస్పీ బిందుమాదవ్

వెల్దుర్తి, ఏప్రిల్ 16: ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. క్షణికావేశంతో గొడవలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు.. అని ఎస్పీ బింధుమాదవ్ తెలిపారు. మండలంలోని గొట్టిపాళ్లలో గ్రామస్తులకు పోలింగ్‌పై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాకు కేటాయించిన కేంద్ర పారా మిలటరీ బలగాల్లో ఎక్కువగా గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు వినియోగిస్తున్నామని చెప్పారు. మాచర్ల నియోజకవర్గంలో దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రశాంతమైన ఎన్నికలకు పోలీస్ శాఖ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల నుంచి కూడా సహకారం కావాలన్నారు. ప్రతిఒక్కరూ ధైర్యంగా, స్వచ్ఛందంగా ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల్లో ప్రశాంతంగా ఉంటే బాగుంటుందో, సమస్యాత్మకంగా ఉంటే బాగుంటుందో గ్రామస్తులు కూడా ఆలోచించాలన్నారు. ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముందుగా మండలంలోని గుండ్లపాడు, కండ్లకుంట, కొత్తపుల్లారెడ్డిగూడెం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట గురజాల డీఎస్పీ పాలురాజ్, మాచర్ల రూరల్ సీఐ సురేష్, ఎస్ఐ శ్రీహరి, తహసీల్దార్ చంద్రశేఖర్, ఏఎస్ఐ లింగయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు తదితరులు ఉన్నారు.



గుండ్లపాడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాదవ్

పించన్లతో.. సరి

- అమలుకాని మిగిలిన పథకాలు
- బటన్లు నొక్కినా ఖాతాల్లో పడని నగదు
- ఆసరా, చేయూత, విద్యాదీవెన లబ్ధిదారుల నిరీక్షణ
- మూడు జిల్లాల్లో 10 లక్షల మంది ఎదురుచూపులు



మాది సంక్షేమ ప్రభుత్వం.. దేశంలో మరెవ్వరూ సంక్షేమంలో మాతో పోటీ పడలేరు.. అని చెప్పుకుంటూ వస్తోన్న పాలకులు సామాజిక పింఛన్ల పంపిణీ తో సరిపెడుతున్నారు. మిగిలిన పథకా లకు బటన్లు నొక్క డానికే పరిమితమవుతున్నారు. ఎన్నికల ఏడాదిలో హడావుడిగా పలు పథకాలకు బట న్లు నొక్కి సరిపెట్టారు. ఆసరా, చేయూత, విద్యాదీవెన తదితర పథకాలకి సంబంధించిన నగదు విడుదల చేయకుండా పాలకులు పట్టించుకోలేదు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నగదు ఖాతాదారుల్లో పడకపోవడంతో లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వివిధ పథకాలను వాయిదాలు వేస్తూ వచ్చిన ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు హడా వుడిగా బటన్లు నొక్కిందే కాని నగదు విడుదల చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని సమాచారం.

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి)

- ఎన్నికల నోటిఫికేషన్‌కు 4 నెలల ముందు బటన్ నొక్కినా ఆసరా అందలేదు.
- నోటిఫికేషన్‌కు 45 రోజుల ముందు ప్రారంభించిన విద్యాదీవెన విడుదల కాలేదు.
- నోటిఫికేషన్‌కు నెలన్నర క్రితం బటన్ నొక్కిన చేయూత ఊసేలేదు.

ఈ పథకాల గురించి పట్టించుకోని పాలకులు పింఛన్లతో సరిపెడుతున్నారు. నాలుగు నెలలుగా పింఛన్లు మాత్రం ఠంచన్‌గా అందజేస్తూ మిగిలిన పథకాలకు సంబంధించి బటన్లు నొక్కేందుకే పరిమితమవుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ బటన్లు నొక్కి నెలలు గడుస్తున్నా ఆయా పథకాల లబ్ధిదారులకు ఇప్పటి వరకు కూడా నగదు అందలేదు. అదే పింఛన్లను ప్రతీ నెల పంపిణీ చేస్తున్న పాలకులు బటన్లు నొక్కిన పథకాలకు సంబంధించిన లబ్ధి గురించి మాత్రం నోరు మెదపడటంలేదు.ఆసరా, విద్యాదీవెన, చేయూత పథకాల లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ లు చేస్తున్నారు. అదేమంటే ముఖ్యమంత్రి బటన్లు నొక్కా రు కదా.. త్వరలో ఖాతాల్లో నగదు జమ అవుతుం దంటూ అధికారులు కాలక్షేపం చేస్తున్నారు. ఎన్ని కల సంఘం ఆదేశాలతో ఈ నెలలో వలంటీర్లతో పింఛన్ల పంపిణీ నిలిచిపోగా అందుకు కారణం ప్రతిపక్షాలు అని ఆరోపించింది. అయితే నాలుగు నెలలుగా వివిధ పథకాల నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాకపోవడానికి కారణం ఎవరో ప్రభుత్వ పెద్దలే చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.

చేయూతలో జాప్యం

చేయూత పథకం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న డ్వాక్రా మహిళలకు 4 విడతల్లో రూ.75 వేలు ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2 లక్షల 70 వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించింది. వారందరికీ నాలుగో విడత చేయూత కింద రూ.425 కోట్లు అందాలి. మార్చి 7న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ పథకానికి సంబంధించి బటన్ నొక్కారు. కానీ ఈరోజు వరకూ చాలా మందికి చేయూత దక్కలేదు. దాదాపు మూడో వంతు మందికి నగదు అందలే దని తెలుస్తోంది. కాగా అధికారులు మా త్రం అందరికీ అందిం దని చెప్పి చేతులు దులిపేసుకుంటున్నారు. పథకానికి సంబంధించి బడ్జెట్ కేటా యింపులు కూడా లేవని వార్తలు వస్తున్నా అధికారులు మాత్రం ఇచ్చేశా మని చెప్పడం విడ్డూరంగా ఉంది. కానీ లబ్ధిదారులు రెండు నెలలుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.

అడ్రస్ లేని ఆసరా ..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అర్హత పొం దిన మహిళలు 7 లక్షల మంది ఉన్నారు. వారి కి ప్రభుత్వం నాలుగు దఫాలుగా 2,800 కోట్ల రూపాయలు రుణమాఫీ కింద నగదు చెల్లిం చాలి. వాయిదాల పద్ధతిలో నాలుగేళ్లలో మూ డు సార్లు మాత్రమే నిధులు విడుదల చేసిన ప్రభుత్వం నాలుగో దఫా కింద ఈ ఏడాది జనవరి 23న ముఖ్యమంత్రి బటన్ నొక్కా రు. నాలుగో విడతలో రూ.700 కోట్లు రుణ మాఫీ జరగాలి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ). పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2 లక్షల 86వేల మందికి 246 కోట్ల రూపాయలు, పల్నాడు జిల్లాలో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ.190 కోట్ల రూపాయలు, బా పట్ల జిల్లాలో 30,604 గ్రూ పులకు చెందిన మూడు లక్షల మందికి రూ.263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణ మాఫీ జరగాలి. కానీ ఈ రోజు వరకూ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో నగదు అంద లే దు. బటన్ నొక్కి నాలుగు నెల లు పూర్తయినా ఇప్పటికీ లబ్ధిదారుల్లో అత్యధికులకు ఆసరా రుణమాఫీ డబ్బులు పడలేదు. అక్కడక్కడా అరకొరగా ఆసరా డబ్బు పడినా, ఆ తర్వాత ఆగిపోయింది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఆ ఊసే లేకుండా పోయింది. కానీ లబ్ధిదారులు ప్రతి రోజూ బ్యాంకులకు వెళ్లి నిరాశగా వెను తిరుగుతున్నారు.

ఊసేలేని విద్యాదీవెన

మార్చి నెల 1న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని 35 వేల మంది విద్యార్థులకు రూ.41 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు కింద విడుదల కావాలి. ముఖ్యమంత్రి ఈ పథకానికి సంబంధించి బటన్ నొక్కి 45 రోజులైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలుస్తోంది.

పింఛన్లపై విషం

ఎన్నికల కోడ్ నేపథ్యంలో వలం టీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీం తో వైసీపీ పాలకు లు పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయకుండా విష ప్రచారం చేయడానికే పరిమితమయ్యారు. పైగా పింఛన్ల పంపిణీ జాప్యానికి ప్రతిపక్షాలే కారణమని ప్రకటనలతో సరిపెట్టారు. అయితే తమ అస్మదీయ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిం చడానికి హడావుడిగా 13 వేల కోట్లు విడుదల చేసి, పింఛన్ల పంపిణీకి ఒక్క రూపా యి కూడా లేకుండా ఖజానాను ఖాళీ చేసిన ప్రభుత్వం, ఆ విషయాన్ని మభ్య పెట్టి లబ్ధిదారులను వంచించేందకు పూనుకుంది. పింఛన్లు ఆగిపోవడానికి కారణం ప్రతి పక్షాలేనంటూ వారిపై నెపం మోపి తాను చేతులు దులుపుకుంది. కాగా ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఒక్క పింఛన్లే కాదు, ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కినా ఏ పథకమూ ఈ రోజు వరకూ సక్రమంగా అమలు జరగ లేదు. ఎన్నికల షెడ్యూల్ రాకకు ముందు హడావుడిగా నొక్కిన బటన్లతో లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్క రూ పాయి కూడా పడలేదు. అందుకు కారణం ప్రభుత్వం ఖజా నాను ఖాళీ చేయడ మేనని సమాచారం. ప్ర జలు, ప్రతి పక్షాల నుంచి ఒత్తిడి రావడం, సరిగ్గా అదే సమయంలో ఆర్బీఐ నుంచి అప్పు పుట్టడంతో అప్పటికప్పుడు నగదు జమ చేసి పింఛన్ల పంపిణీకి పూనుకున్నారు. సచివాలయ ఉద్యోగులతో ఇంటింటికీ వెళ్లి పంచే అవకాశమున్నా అవ్వా, తాతలు, మహిళలను నడిఎండలో గంటల కొద్దీ నిలబెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడారు.

రేపటి నుంచి.. నామినేషన్లు

- 18 నుంచి స్వీకరణకు ఏర్పాట్లు
- ఆర్వో కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు
- వ్యయం పర్యవేక్షణకు నోడల్ అధికారులు
- కలెక్టరేట్ ఆర్వో కార్యాలయంలో లోక్‌సభకు నామినేషన్‌లు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి



నరసరావుపేట, ఏప్రిల్ 16: ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నరసరావుపేట లోక్‌సభ స్థానానికి కలెక్టరేట్‌లోని ఆర్వో కార్యాయలంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. నరసరావుపేట అసెంబ్లీ స్థానానికి ఆర్డీవో కార్యాలయంలోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్‌ల ప్రక్రియ నిర్వహిస్తున్నారు. జిల్లాలోని మిగతా అసెంబ్లీ స్థానాలకు నియోజకవర్గ కేంద్రాల్లోని ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్‌ల స్వీకరణకు సదరు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అభ్యర్థుల కోసం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

నామినేషన్‌ల ప్రక్రియపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి మంగళవారం మాట్లాడుతూ 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. అదే రోజు నుంచి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, నామినేషన్ల దాఖలకు చివరి తేదీ 25 అని వివరించారు. 26న నామినేషన్లను పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ 29 అన్నారు. మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలని, అన్ని రకాల డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే నామినేషన్‌ను అనుమంతించడం జరుగుతుందన్నారు. చివరి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, మూడు గంటల కన్నా ఒక్క సెకండ్ దాటినా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నామినేషన్ తీసుకోవడానికి అవకాశం ఉండదన్నారు.

ఎవరి నామినేషన్లను రిజెక్ట్ చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం-2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం-2బీ సమర్పించాలని, నోటిఫైడ్ తేదీల్లో ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. సెలవు దినాల్లో నామినేషన్ స్వీకరించబడదన్నారు. అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. రెండు కంటే ఎక్కువ నియోజకవర్గాల నుంచి అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయలేరన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో గరిష్టంగా మూడు వాహనాలు అనుమతించబడతాయని, 5 మంది వ్యక్తులు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్‌లోకి ప్రవేశించవచ్చన్నారు. అభ్యర్థి సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించవచ్చని, ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 3:00 గంటల మధ్య అభ్యర్థి లేదా అతని ప్రపోజర్ లేదా అతని ఏజెంట్ ద్వారా చేతితో డెలివరీ చేయబడిన కూఆర్ కోడ్‌తో కూడిన ప్రింట్ అవుట్ సంతకం చేయబడిన నామినేషన్ సమర్పించవచ్చన్నారు.

వ్యయ పర్యవేక్షణకు నోడ్ అధికారుల నియామకం

వ్యయ పర్యవేక్షణకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.నియోజకవర్గాల్లోని అన్ని బృందాలు, నోడల్ అధికారులు, ఎన్నికల పరిశీలకులతో వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ఎన్నికల ఖర్చుల ఖాతా సమర్పించడంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి అభ్యర్థి షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్, 'ఫోల్డర్ ఆఫ్ ఎవిడెన్స్' నిర్వహణ కోసం అకౌంటెంట్ బృందం అసిస్టెంట్ వ్యయ అబ్జర్వర్ మార్గదర్శ కత్వంలో పని చేస్తుందన్నారు. వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన తేదీ నుంచి పోల్ తేదీ వరకు పని చేస్తుందని, అధికారుల మధ్య సమ న్వయం అత్యంత ముఖ్యమన్నారు. ఎన్నికల వ్యయంపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఎంసీసీ అమలులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేసిందని, సీ-విజిల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని, ప్రజలు వారి ఇంటి వద్ద నుంచే పోస్టర్లు, పాంప్లెట్లు పంపిణీ, ఎంసీసీ ఉల్లంఘనలపై తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. సీ-విజిల్ యాప్ ఫిర్యాదులను సరాసరి 31 నిమిషాల్లోనే పరిష్కరిస్తున్నామని, అన్ని ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచి, ఖర్చు అతని ఖాతాలో లెక్కించడం జరుగుతుందని చెప్పారు. పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను అభ్యర్థి ఖాతాలో లెక్కించడం జరుగుతుందని ఎన్నికల అధికారి శివశంకర్ తెలిపారు.

దిక్సూచి
DIKSUCHI

మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్



హైదరాబాద్‌లోని దక్కన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్(డీఎస్ఎం-ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాల)- మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. దీనికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. వీటిలో 42 సీట్లను ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా, మిగిలిన 18 సీట్లను మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీ చేస్తారు. ఎంట్రెన్స్ టెస్ట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. దరఖాస్తుతో పాటు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల పత్రాలను జతచేయాలి.

ప్రోగ్రామ్ వివరాలు: కోర్సులో భాగంగా క్లాస్ రూమ్ లెక్చర్స్, ఆన్‌లైన్ లెక్చర్స్, గెస్ట్ లెక్చర్స్, హాస్పిటల్ విజిట్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు, ఇంటర్న్‌షిప్, డిజర్టేషన్ వర్క్, ఇతర రాష్ట్రాల్లోని హాస్పిటల్స్‌కు స్టడీ టూర్స్ ఉంటాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. సమ్మర్ ఇంటర్న్‌షిప్ వ్యవధి ఎనిమిది వారాలు ఉంటుంది. ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేయకుండా రెండో ఏడాది కోర్సులోకి అనుమతించరు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. చివరి సంవత్సర పరీక్షలు రాసి ఫలితాల కోసం చూస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డాక్టర్స్, పారా మెడికల్ ప్రొఫెషనల్స్‌కు ప్రాధాన్యం ఉంటుంది.

ఎంట్రెన్స్ టెస్ట్: పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్ అండ్ యూసేజ్, హెల్త్ అండ్ హాస్పిటల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ అంశాల నుంచి ఒక్కోదానిలో 20 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. అభ్యర్థులు సమాధానాలను ఓఎంఆర్ పత్రం మీద హెచ్‌బీ పెన్సిల్‌తో గుర్తించాలి. పరీక్ష సమయం గంటన్నర. ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే కనీసం 25 శాతం మార్కులు రావాలి.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1500; దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** మే 30
- **ఎంట్రెన్స్ టెస్ట్‌కు సంబంధించిన ఫ్రీ కోచింగ్ క్లాసెస్:** జూన్ 25 నుంచి 29 వరకు
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూన్ 30
- **ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల:** జూలై 10
- **వెబ్‌సైట్:** www.dshm.co.in, www.osmania.ac.in

డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎంటెక్

పుణెలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ(డీఐఏటీ)- ఫుల్ టైమ్ ఎంటెక్ (సెల్ఫ్ ఫైనాన్స్‌డ్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. రాత పరీక్ష ద్వారా రెండు ఫేజ్‌లలో అడ్మిషన్స్ ఇస్తారు. ఇంకా సీట్లు మిగిలిన పక్షంలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తారు.

విభాగాలు - స్పెషలైజేషన్‌లు

- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్
- ఏరోస్పేస్ ఇంజనీరింగ్ - గైడెడ్ మిసైల్స్, యూఏవీ
- మెకానికల్ ఇంజనీరింగ్ - మెరైన్, ఆర్మమెంట్ అండ్ కంబాట్ వెహికిల్స్, మెకానికల్ సిస్టం డిజైన్
- ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -రాడార్ అండ్ కమ్యూనికేషన్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్, వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్
- రోబోటిక్స్ - ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్
- ఇతర విభాగాలు: సెన్సార్ టెక్నాలజీ, మోడలింగ్ అండ్ సిములేషన్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, డేటా సైన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీ.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్ లేదా మాస్టర్స్ డిగ్రీ(ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్/అప్లయిడ్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్ సైన్స్/ఫొటోనిక్స్/మెటీరియల్ సైన్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ సైన్స్/నానో సైన్స్ అండ్ టెక్నాలజీ/అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ఇంజనీరింగ్ ఫిజిక్స్/రేడియో ఫిజిక్స్-ఎలక్ట్రానిక్స్/రిమోట్ సెన్సింగ్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/మేథమెటిక్స్/కెమిస్ట్రీ/ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/స్టాటిస్టిక్స్) లేదా ఎంసీఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి.

రాత పరీక్ష: పరీక్షని ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. సంబంధిత స్పెషలైజేషన్ నుంచి 60 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష సమయం గంట.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.600; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200

ఫేజ్-1:

- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 18

ఫేజ్-2:

- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఏప్రిల్ 19
- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **ఈ-మెయిల్:** mtech-admissions@diat.ac.in
- **వెబ్‌సైట్:** www.diat.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/NXB0Dazలో చదవండి.

ఆర్ఐఈఐలో డిప్లొమా, పీజీ డిప్లొమా

బెంగళూరులోని రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్, సౌత్ ఇండియా(ఆర్ఐఈఎస్ఐ)- దూరవిద్యా విధానంలో నిర్వహిస్తున్న 'డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్(డీఐఈసీ)', 'పీజీ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్(పీజీడీఈఎల్‌టీ)' ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్‌లు విడుదల చేసింది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది.

డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్(డీఐఈసీ)

అభ్యర్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ఒకాబులరీ, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ స్కిల్స్ పెంపొందించేలా ప్రోగ్రామ్‌ను రూపొందించారు. ప్రోగ్రామ్‌లో భాగంగా ఫ్లూయెన్సీ, అక్యూరసీ, డిస్కోర్స్ మేనేజ్‌మెంట్ మాడ్యూల్స్‌తోపాటు ఒక ఆప్షనల్ మాడ్యూల్(ఇంగ్లీష్ లాంగ్వేజ్ పెడగాగి/ఇంగ్లీష్ ఫర్ బిజినెస్/ఇంగ్లీష్ ఫర్ మీడియా)కూడా ఉంటుంది. ప్రోగ్రామ్ మొత్తమ్మీద రెండు కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. మొదటిది రెండు రోజుల ప్రోగ్రామ్. దీనిని 2024 అక్టోబరులో ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. రెండోది 18 రోజుల ప్రోగ్రామ్. దీనిని 2025 ఏప్రిల్/మేలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఏ గ్రూపుతోనైనా ఇంటర్/పన్నెండో తరగతి/పీయూసీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.4,000.

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (పీజీడీఈఎల్‌టీ)

ఈ ప్రోగ్రామ్‌లో ప్రొఫిషియెన్సీ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, కోర్ ట్రెయినర్ - స్కిల్స్ - స్ట్రాటజీస్ - టెక్నిక్స్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు. లిజెనింగ్ అండ్ స్పీకింగ్, రీడింగ్, రైటింగ్, లాంగ్వేజ్ వర్క్, మెథడ్స్ అండ్ మెటీరియల్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, టీచర్ డెవలప్‌మెంట్, టీచింగ్ ప్రాక్టీస్ అంశాలు కూడా ఉంటాయి. ఆరు బుక్‌లెట్స్‌తో కూడిన లెర్నింగ్ మెటీరియల్ ఇస్తారు. వీటికి సంబంధించిన అసైన్‌మెంట్ వర్క్‌లు పూర్తిచేయాలి. ఈ ప్రోగ్రామ్‌లో కూడా రెండు కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. మొదటిది మూడు రోజుల ప్రోగ్రామ్. దీనిని 2024 అక్టోబరులో ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. రెండోది 22 రోజుల ప్రోగ్రామ్. దీనిని 2025 ఏప్రిల్/మేలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. కనీసం 80 శాతం అటెండెన్స్ తప్పనిసరి. ఈ ప్రోగ్రామ్‌ని గరిష్ఠంగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.10,000.

- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **దరఖాస్తుకు జత చేయాల్సిన పత్రాలు:** పదోతగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్‌లు; ఆధార్ కార్డ్, రెండు ఫొటోలు.
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** జూన్ 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.riesi.ac.in

SCHOLARSHIP ALERT

Kotak Suraksha Scholarship Program

Description: Kotak Securities Limited (KSL) invites applications from students studying in Classes 9 to 12 or pursuing general/professional graduation.


Eligibility: Open to PwD applicants currently studying in Classes 9 to 12 or pursuing general/professional graduation in India. Applicants must have secured at least 55% marks in their previous academic year. PAN India applicants are eligible. Annual family income of the applicants must not exceed INR 3,20,000.

Prizes & Rewards: Scholarship up to INR 1,00,000 per year

Last Date to Apply: 30-04-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/KSSP1



Global Scholarship Program AIS 2024

Description: Global Scholarship Program AIS 2024 is an opportunity offered by AIS Technolabs Pvt. Ltd. to undergraduate and post-graduate students. The main objective of this scholarship programme is to provide financial support and leadership opportunities to students in their preferred subjects.

Eligibility: Open for citizens of India or any country/ region. Applicants must have completed secondary school/high school education. Students must have applied for an undergraduate/postgraduate course in any subject from an accredited college/ institution/ university in the world. Candidates must have completed at least one term in the respective course and should not be a college dropout.

Prizes & Rewards: An annual scholarship up to two years and other benefits

Last Date to Apply: 15-05-2024

Application mode: via email only at - sunnyc@aistechnolabs.com

Short Url: www.b4s.in/aj/GSPA6

IET India Scholarship Award 2024

Description: The Institution of Engineering and Technology (IET) is inviting applications from undergraduate engineering students to sharpen their creativity, innovation, leadership, and excellence. The scholarship aims to recognise and nurture future engineering leaders in India.

Eligibility: Open for students studying in the 1st, 2nd, 3rd, or 4th year of a full-time regular undergraduate engineering program (in any field) at an AICTE/UGC-approved institution. The scholarship is also open for lateral entry students who join a B.Tech. program in the 2nd year. They must have cleared all regular credit courses in a single attempt. Applicants must have scored at least 60% in aggregate or an equivalent CGPA of at least six on a 10-point scale in the semesters cleared so far.

Prizes & Rewards: Scholarships worth INR 10,00,000

Last Date to Apply: 31-05-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/IET4

buddy4study.com

ఆర్‌పీఎఫ్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు

మొత్తం ఖాళీలు: 4,660

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్)/రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్(ఆర్‌పీఎస్ఎఫ్)లో కింద పేర్కొన్న ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆర్ఆర్‌బీ రీజియన్లు: అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్మూ అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

- **కానిస్టేబుల్:** 4,208
- **సబ్ ఇన్‌స్పెక్టర్:** 452

అర్హత: కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్ఐ ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

వయోపరిమితి: 2024 జూలై 1 నాటికి కానిస్టేబుల్ పోస్టులకు 18-28 ఏళ్ల మధ్య, ఎస్ఐ పోస్టులకు 20-28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రారంభ వేతనం: నెలకు ఎస్ఐ పోస్టులకు రూ.35,400; కానిస్టేబుల్ పోస్టులకు రూ.21,700.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు, దరఖాస్తునకు చివరి తేదీ: మే 14

వెబ్‌సైట్: https://rpf.indianrailways.gov.in/RPF/

నవ్య | చిత్రజ్యోతి

త్వరలోనే సెట్స్‌పైకి అఖండ-2



'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలతో బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబో హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించే వీరి కలయికలో మరో చిత్రం ఎప్పుడెప్పుడా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయమై బోయపాటి శ్రీను మీడియాతో మాట్లాడారు. 'అఖండకు సీక్వెల్ ఎప్పుడని నన్ను ఎంతో మంది అడుగుతున్నారు. ప్రస్తుతం ఎటుచూసినా ఎన్నికల హడావుడే కనిపిస్తోంది. కాబట్టి ఎన్నికలు ముగిశాక ఈ సీక్వెల్‌పై అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. వీలైనంత త్వరలో ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్తాం. 'అఖండ'లో పసిబిడ్డ, ప్రకృతి, పరమాత్మ అంశాలను చూపించాం. 'అఖండ-2'లోనూ సమాజానికి అవసరమైన మంచి సందేశాన్ని చూపించబోతున్నాం. దైవత్వం మనందరిలో ఒక భాగం. ఈ విషయాన్ని తెరపైకి తీసుకు వస్తే ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది" అని చెప్పారు.

టాలీవుడ్‌లోకి అక్షయ్ కుమార్



బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక తెలుగు చిత్రంలో నటించడం ఆయనకు ఇదే మొదటిసారి. ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొనడానికి హైదరాబాద్‌కు వచ్చిన అక్షయ్‌కు డాక్టర్ మోహన్‌బాబు, విష్ణు స్వాగతం పలికారు. భారీ అంచనాలతో, నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే న్యూజిలాండ్‌లో రెండు భారీ షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో అక్షయ్‌కుమార్ పాల్గొనే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రంలో మోహన్‌లాల్, ప్రభాస్, శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపుదిద్దుకుంటున్న 'కన్నప్ప' చిత్రానికి ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. కన్నప్ప కథను అందరికీ తెలిసే విధంగా ఇటీవల కామిక్ బుక్స్‌ను విడుదల చేయగా, వాటికి మంచి స్పందన వచ్చింది.

కన్నడ నటుడు ద్వారకేశ్ కన్నుమూత



ప్రముఖ కన్నడ నటుడు ద్వారకేశ్ (81) కన్నుమూశారు. వయోసహజ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ద్వారకేశ్ మంగళవారం ఉదయం తన నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు బంగ్లీ షామారావు ద్వారకానాథ్. అయితే 'ద్వారకేశ్' గా చిత్ర పరిశ్రమలో ఆయన సుపరిచితులు. ఆయన 1964లో 'వీరసంకల్ప' ద్వారా సినీరంగంలో ప్రవేశించారు. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ సహా ఎందరో ప్రముఖ నటులతో ఆరు దశాబ్దాలపాటు కలసి నటించారు. హాస్యంతోపాటు విభిన్నమైన పాత్రల్లో రాణించారు. 15 సినిమాలకు దర్శకత్వం వహించడమే కాకుండా 50 సినిమాలు నిర్మించారు. ఆయన భార్య అంబుజా సరిగ్గా మూడేళ్లకిందట ఇదే రోజున మృతి చెందారు. ద్వారకేశ్‌కు ఆరుగురు సంతానం. మొదటి భార్యకు ఐదుగురు కుమారులు కాగా రెండో భార్య శైలజకు ఒక కుమారుడు ఉన్నారు. 'నా చిరకాల మిత్రుడిని కోల్పోయాను' అంటూ రజనీకాంత్ ఎక్స్ ఖాతా ద్వారా పేర్కొన్నారు. 'స్వశక్తితో ఎదిగిన గొప్ప నిర్మాత, దర్శకుడు ద్వారకానాథ్. ఆయన జ్ఞాపకాలు నా మదిలో పదిలంగా ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. ద్వారకేశ్ పార్థివదేహాన్ని సినీ, రాజకీయ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. అభిమానుల సందర్శన కోసం రవీంద్రకళాక్షేత్రలో బుధవారం ఆయన పార్థివ దేహాన్ని ఉంచి, ఆ తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

జానపద బాణీలతో యాదమ్మ



బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ థ్రిల్లర్ 'భవనమ్'. సప్తగిరి, ధన్‌రాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్.బి.చౌదరి, వాకాడ అంజన్‌కుమార్, వీరేంద్ర సిర్వి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మంగళవారం ట్రైలర్‌ను, జానపద బాణీలతో సాగే 'యాదమ్మ' పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆర్.బి.చౌదరి మాట్లాడుతూ "దర్శకుడు బాలాచారి ఈ సినిమాను అద్భుతంగా తీశారు. ఇందులో ఉన్న అన్ని పాటలు ఆకట్టుకుంటాయి" అని చెప్పారు. దర్శకుడు బాలాచారి కూరెళ్ల మాట్లాడుతూ "దాదాపు 20ఏళ్ల తర్వాత ఈ నిర్మాణ సంస్థతో కలసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరినీ అలరిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.

సినిమా చూస్తూ నవ్వుతూనే ఉంటారు



చైతన్యా రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలు పోషించిన క్రైమ్ కామెడీ 'పారిజాత పర్వం'ఈ నెల 19న విడుదల కానుంది. సోమవారం రాత్రి జరిగిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'రెగ్యులర్ సినిమాలు కాకుండా ఇలాంటి డిఫరెంట్ చిత్రాలు రావాలంటే నిర్మాతలకు గట్స్ ఉండాలి. నేను ఎంజాయ్ చేస్తూ నటించిన సినిమా ఇది' అన్నారు. ఒక పది, పదిహేను నిముషాలు తప్ప మిగతా సినిమా చూస్తూ నవ్వుతూనే ఉంటారని సహ నిర్మాత అనంత్ సాయి చెప్పారు. ఏపీ, తెలంగాణ, కర్నాటక ప్రాంతాల్లో ఈ సినిమాను 125కి పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ చెప్పారు. దర్శకుడు సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ 'కన్ఫ్యూజ్ కిడ్నాప్ డ్రామా ఇది. దానికి ఒక చిన్న థిన్ లైన్ ఉంది. ఆ లైన్ దాటితే ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారు. అందుకే నా మీద నమ్మకం ఉంచి సినిమా తీసిన నిర్మాతలకు ధన్యవాదాలు' అన్నారు. సినిమా బాగా వచ్చిందనీ, థియేటర్లలో ఈ నెల 19న చూడండి అని నిర్మాతలు మహీధర్ రెడ్డి, దేవేష్ చెప్పారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని హీరో చైతన్యా రావు తెలిపారు.

సినిమా నేపథ్యంలో



మణి సాయితేజ, వైడూర్య హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'రుద్రాక్షపురం'. ఆర్.కె.గాంధీ దర్శకత్వం వహించగా, కొండ్రాసి ఉపేందర్ నిర్మించారు. ప్రముఖ నటుడు నాగ మహేశ్, ఫిల్మ్ జర్నలిస్ట్ సురేశ్ కొండేటి, బి.వీరబాబు, అప్పాజీ కీలక పాత్రలు పోషించారు. సినిమా నేపథ్యంలో సాగే 'రుద్రాక్షపురం' చిత్రం ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ చిత్రానికి ఎడిటర్:డి.మల్లి, కెమెరామెన్: నాగేంద్రకుమార్, సంగీతం: ఎం.ఎల్ రాజా, ఘంటాడి కృష్ణ, జయసూర్య బొంపెం. ఈ కార్యక్రమంలో తెలుగు నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, దర్శకనిర్మాత లయన్ సాయివెంకట్, తదితరులు పాల్గొని సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

యాక్షన్ ఊచకోత



విశాల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'రత్నం' ఈ నెల 26న విడుదల కానుంది. హరి దర్శకత్వంలో కార్తికేయన్ సంతానం నిర్మించారు. ఈ సినిమాను సీహెచ్ సతీశ్ కుమార్, కె. రాజ్‌కుమార్ తెలుగులో విడుదల చేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ఏపీ, తమిళనాడు సరిహద్దు గొడవల ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. హీరోయిన్ కోసం హీరో చేసే ఊచకోత మాస్ యాక్షన్ జానర్లు ఇష్టపడే ప్రేక్షకులను అలరిస్తుంది. యాక్షన్‌తో పాటు లవ్ సీన్లకు కూడా సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మంచి రీరికార్డింగ్ ఇచ్చారు.

కొత్త పాయింట్‌తో...



'కేరింత' మూవీ సినిమాలో కామెడీ టైమింగ్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు పార్వతీశం. ఆయన నటించిన లేటెస్ట్ చిత్రం 'మార్కెట్ మహాలక్ష్మి'. ప్రణీకాన్వికా హీరోయిన్‌గా నటించారు. వియస్ ముఖేశ్ దర్శకత్వం వహించగా, అఖిలేశ్ కిలారు నిర్మించారు. ఈ నెల 19న 'మార్కెట్ మహాలక్ష్మి' విడుదలవుతోన్న సందర్భంగా చిత్ర దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. "ఈ సినిమాలో ఆడియెన్స్ ఇప్పటివరకు చూడని ఓ కొత్త పాయింట్‌ను టచ్ చేశాం. ప్యూర్ లవ్ స్టోరీతో వస్తోన్న ఈ సినిమాను కుటుంబసమేతంగా చూసేలా తెరకెక్కించాం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేసే నా ఫ్రెండ్ ఒకరు కూరగాయలు అమ్మే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ సంఘటన స్ఫూర్తితో ఈ సినిమా కథను రాసుకున్నాను" అని చెప్పారు.

జర్నలిస్ట్ మాస్ నంబర్



నారా రోహిత్ హీరోగా నటించిన 'ప్రతినిధి 2' చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కుమార్ రజాబత్తుల, ఆంజనేయులు శ్రీతోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మాతలు. ఈ సినిమా నుంచి 'గల్లా యెత్తి' అనే మాస్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సమాజంలోని మంచి చెడుల గురించి ఆలోచింపజేసే విధంగా కాసర్ల శ్యామ్ ఈ పాట రాశారు. రామ్ మిరియాల పాడారు. మహతి స్వరసాగర్ సంగీత దర్శకుడు. భాను మాస్టర్ కొరియోగ్రఫీలో నారా రోహిత్ ఉత్సాహంగా డాన్స్ చేశారు. ఇందులో ఆయన న్యూస్ రిపోర్టర్ పాత్ర పోషించారు. సిరీ లెల్లా కథానాయిక.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/hxRRNOO లో చదవండి.


బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

మూడు ముక్కలాటతో అటకెక్కిన అభివృద్ధి

- 1582వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 16: వైసీపీ పాలకులు అడ్డగోలు అబద్ధాలతో పాలన చేస్తున్నారని రాజధాని అమరావతికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1582వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేసింది లేదన్నారు. పోలవరం పూర్తి లేదు.. అమరావతి అభివృద్ధి అంగుళం కూడా కదల లేదు.. రాయల సీమకు నీళ్ళిచ్చిన పాపాన పోలేదన్నారు. మూడు ముక్కలాటతో అభివృద్ధిని మూట గట్టి సీఎం జగన్‌రెడ్డి అటకెక్కించాడన్నారు. ఇటువంటి వాళ్లని ప్రజా ప్రతినిధులుగా ఎలా ఎన్నుకుంటారని, ఈ సారి ముమ్మాటికి వైసీపీని ఇంటికి పంపటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాల్లో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి.


ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు


సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ


ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలకు హారతులిచ్చి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

కూటమి గెలుపు.. అభివృద్ధికి మలుపు

- సమస్యలు పరిష్కారం కావాలంటే చంద్రబాబు సీఎం కావాలి
- నామినేషన్‌కు వేలాదిగా వచ్చి ఆశీర్వదించాలన్న ఎంపీ లావు

రాజుపాలెం, ఏప్రిల్ 16: వైసీపీ దుష్టపాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని, త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కూటమి గెలుపు రాష్ట్రాభివృద్ధికి మలుపు కావాలని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మంగళవారం మండలంలోని మొక్కపాడు, రెడ్డిగూడెం, ఆకులగణవరం, బీరవల్లిపాయ, కొత్తూరు, బలిజేపల్లి, ఉప్పలపాడు, ఇనిమెట్ల గ్రామాల్లో సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణతో కలిసి శ్రీకృష్ణదేవరాయలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నాయని, విజయంకోసం ఇప్పటివరకు మనం చాలా కష్టపడ్డామని, ఇక ఈ తక్కువ రోజుల్లో సమష్టిగా మరింత కష్టపడాల్సి ఉందని పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తాగు, సాగునీటి సమస్య తీరాలని, అలాగే పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని, అలాగే మహిళలు స్వయం ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే ఇవన్నీ సాకారమవుతాయని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రావటంతోనే బీసీ డిక్లరేషన్, అర్హులైన వారికి 2 సెంట్ల ఇళ్ల పట్టాలు, పార్లమెంటు పరిధిలో గ్రామాల్లో అవసరమున్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. రూ.10 లక్షలతో 50 షాదీ ఖానాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. 18వ తేదీన తన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు.

కన్నా మాట్లాడుతూ.. 'నేను మీ మనిషిని, కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించండి, మీకు అండగా ఉండి, అన్ని సమస్యలను పరిష్కరిస్తాను' అని హామీ ఇచ్చారు. రాజుపాలెం మండల ప్రజలతో నాకు ఎంతో అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాలను అభివృద్ధి చేయటమే తన ధ్యేయమన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే, ప్రజలు సంతోషంగా జీవించాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ముందుగా ఆకులగణపవరం గ్రామంలో లావు, కన్నాలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, మహిళలు వారిని గజమాలతో సత్కరించారు. మొక్కపాడు, ఆకుల గణపవరం, రెడ్డిగూడెం, బలిజేపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాలలో లావు, కన్నాలు ప్రత్యేక పూజలుచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, జనసేన మండల అధ్యక్షుడు తోట నరసయ్య, సర్పంచ్ కణదం పద్మశ్రీను, నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, కొండ్రకుంట రాంగరావు, పూజల వెంకటకోటయ్య, మర్రి వెంకట్రామిరెడ్డి, సయ్యద్ మాబు, అంకాళ్ల ప్రభుదాసు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనగపూల వెంకయ్య, మండల కాపు సంఘం అధ్యక్షులు పులిబండ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో..

రాజుపాలెం గ్రామంలోని ఓ కల్యాణ మండపంలో ముదిరాజుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లావు శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు అధికారంతో పాటు నిధులు, గౌరవం ఇచ్చిన పార్టీ ఒక్క టీడీపీయేనని అన్నారు. అందుకే బీసీలంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలని ఒక నినాదంగా ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉందని, అందుకే వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, బీసీ డిక్లరేషన్ వంటివి అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ-ఏ ఉన్న రిజర్వేషన్‌ను బీసీ-డీ చేయాలని ముదిరాజులు కోరగా రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన వేంటనే ఈ విషయంపై చంద్రబాబునాయుడు కేంద్రాన్ని సంప్రదించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


కొప్పురావూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న పెమ్మసాని, ధూళిపాళ్ల తదితరులు

అడుగడుగునా జన నీరాజనం

- పెమ్మసాని, ధూళిపాళ్ల రోడ్‌షోకు విశేష స్పందన

పెదకాకాని, ఏప్రిల్ 16: పెదకాకాని మండలం పసుపుమయమైంది. రహదారులు కానరాని విధంగా పూలవర్షం కురిపించింది. భవనం పై అంతస్థులపై నిలబడి మరీ స్వాగతాంజలి పలికింది. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెదకాకాని మండలం కొప్పురావూరు, వెనిగండ్ల, పెదకాకాని ప్రాంతాల్లో పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో కలిసి గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం పర్యటించారు. కొప్పురావూరు నుంచి ప్రారంభించిన రోడ్ షో పెదకాకాని ముగింపు సభ వరకు దిగ్విజయంగా కొనసాగింది. గ్రామ గ్రామాన ప్రజలు ప్రభంజనంలా కదిలి వచ్చారు. స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ పెమ్మసాని, ధూళిపాళ్ల ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. భవనాల పైనుంచి నిలబడ్డ యువత మహిళలు చిన్నారులు పూలవర్షం కురిపిస్తుండగా పెమ్మసాని అభివాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ప్రధాన కూడలికి వచ్చే సరికి ఉన్నట్టుండి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అధికారులను ప్రశ్నించినా సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. దాదాపు అరగంట పాటు విద్యుత్ సరఫరా నిలిచి నిలిచిపోయింది. కాగా అభిమానుల అండ ఉన్న పెమ్మసాని సెల్‌ఫోన్ లైట్ల వెలుగుల మధ్యనే ఆయన తన ప్రచారాన్ని ముందు కొనసాగించారు. అభిమానులు, కార్యకర్తలు చైతన్య రథానికి చుట్టూ రక్షణ కవచంలా నిలబడి ప్రచార కార్యక్రమం ముందుకు సాగడానికి సహకరించారు. 'విద్యుత్ కట్ చేసినంత మాత్రాన మా ప్రయాణం ఆగదు బ్రదర్! ప్రజా విప్లవ కాంతిలో నుంచి ప్రజాయాత్ర చేసుకుంటూ వస్తాను. నేను మీలాగా మద్యం అమ్మానా? మోసం చేశానా? మైనింగ్ తవ్వానా? ఎవరికి భయపడాల్సిన అవసరం నాకు లేదు అని ఆయన స్పష్టం చేశారు. మైనింగ్‌లు తవ్వి, అక్రమాలు చేసిన అవినీతి సొమ్ముతో పవన్ కళ్యాణ్‌ను ఈ సోకాల్డ్ నాయకులు ఓడిస్తారట! రాసి పెట్టుకోండి ఇప్పుడే చెప్తున్నాను, బ్రహ్మ కూడా ఈసారి పవన్ కళ్యాణ్ విజయాన్ని ఆపలేరు అని అన్నారు. ఈ వైసీపీ నాయకులకు ఆట మాత్రమే తెలుసు ఏమో! నాకు వేట కూడా తెలుసు. మేము వేటాడటం మొదలుపెడితే మీరు తట్టుకోలేరు అని స్పష్టం చేశారు. అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్థానిక సమస్యలైన నీటి సౌలభ్యం, రైల్వే లైన్ తదితర అంశాలపై పెమ్మసాని గారితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ నియోజకవర్గంలో ఒక్కో వ్యక్తికి ఈ వైసీపీ నాయకులు రూ.లక్ష దాకా అప్పు పడ్డారు. మన సొమ్మును దోచుకు వెళ్లి రేపు ఎన్నికల్లో తిరిగి రూ.5 వేలు, రూ.10 వేలు అంటూ ఓట్లు కొనడానికి వస్తారు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేవాలయాలు, మందిరాలకు వెళ్లి మనస్ఫూర్తిగా దండం పెట్టుకునే మనలాంటి భక్తులకు బదులు హుండీలో చేయి పెట్టే దొంగ, దోపిడి నాయకులు మన ప్రాంతంలో ఉన్నారు. 31 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గాన్ని మా కుటుంబం నమ్ముకుని ఉంది. రాజధాని నిర్మాణానికి అడ్డుపడ్డ కరకట్ట కమలహాసన్ ప్రజలను మోసం చేశారు అని ఆరోపించారు. అవినీతి సొమ్ముతో నన్ను నాశనం చేద్దామని ఎన్నో ప్రయత్నాలు చేశారు. మీ దగ్గర అవినీతి సొమ్ము ఉందేమో! నా దగ్గర ప్రజాభిమానం ఉంది. జగన్మోహన్ రెడ్డి అధికారం ఈ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని ఎందుకు అడ్డుకోలేకపోయింది? అది అసమర్థతా? చేతకానితనమా? జగన్మోహన్ రెడ్డి దగ్గర టికెట్ తెచ్చుకోవడం చేతకాని నాయకులు పెదకాకానికి వచ్చి తామున్నామని చెప్పి మాట్లాడటం, ప్రజలను ఇంకా మోసపుచ్చటం సిగ్గుచేటు అన్నారు. అలాంటి నాయకుల మాట వింటే మళ్లీ మోసపోవడానికి సిద్ధపడ్డట్టే. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాగలిగే సత్తా లేని నాయకులు, శివాలయం రోడ్డుని శివాలయం నిధులతోనూ, దర్గా దగ్గరి రోడ్డును దర్గా నిధులతోనూ నిర్మించే స్థితికి చేరారు తీవ్ర స్థాయిలో ఆరోపణ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును టీడీపీ అభ్యర్థులైన ఎంపీగా పెమ్మసాని, ఎమ్మెల్యే తనకు వేసి గెలిపించాలని సందర్భంగా ఆయన కోరారు.

వెనిగండ్ల గ్రామంలో ప్రధానంగా ఉన్న మంచినీటి సమస్యను ఉన్నది లాం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్‌ను తీసుకొని వచ్చి పంట పొలాలకు నీరు అందించాలి అని ప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. మురుగునీరు పోక చాలా ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు అని మీము అధికారంలో రాగానే మురుగునీరు పోయేందుకు సీసీ కాల్వలు కట్టిస్తామని హామీ ఇచ్చినారు. వెనిగండ్ల గ్రామంలో పశువులు పెంపకం ఎక్కువగా ఉన్నది అని వాటికీ ఒక్క మినీ పశువుల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్రానం మార్కండేయ బాబు, ఉగ్గిరాల సీతారామయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వీరేశ్ళ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

పెమ్మసాని గెలుపు- మాదిగల గెలుపు..

పెదకాకాని మండలంలో పర్యటిస్తున్న గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ కూచిపూడి సత్యం మాదిగ మాట్లాడుతూ ఏపీలో అనేక పార్టీలు పాలన సాగించినప్పటికీ మాదిగల వర్గీకరణకు కృషి చేసింది టీడీపీనే అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో టీడీపీకి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు మురికిపూడి హృదయరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకురాలు నంబూరి తబిత మాదిగ, ఎమ్మార్పీఎస్ పొన్నూరు నియోజకవర్గ నాయకులు డేగల బాబు మాదిగ, జాతీయ నాయకురాలు ఆలపాటి కరుణా మాదిగ తదితరులు పాల్గొన్నారు.


పెదకాకానిలో అభిమానుల కోలాహలం మధ్య సాగుతున్న పెమ్మసాని, ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం


వెనిగండ్లలో ఓటర్లకు అభివాదం చేస్తున్న పెమ్మసాని, ధూళిపాళ్ల తదితరులు

నేడు టీడీపీలోకి.. మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని

- డిప్యూటీ మేయర్ గౌస్‌తో పాటు అనుచరవర్గంతో చేరిక
- నేడు కార్యకర్తలతో గుంటూరు నుంచి ఉండవల్లికి భారీ ర్యాలీ


నంబూరు సుభాని

గుంటూరు, ఏప్రిల్ 16: మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత నంబూరు సుభాని ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టీడీపీలోకి చేరుతున్నారు. సుభానితో పాటు ఆయన తనయుడు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ అనుచర వర్గంతో బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. 2004 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నంబూరు సుభాని అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సుభాని తనయుడు షేక్ గౌస్ డిప్యూటీ మేయర్‌గా రెండున్నరేళ్ళు పనిచేశారు. అనంతర పరిణామాల నేపథ్యంలో 2014, 2019 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. అనంతరం ఆ పార్టీ విధి విదానాలు నచ్చకపోవటంతో కొంత కాలంగా ఆ పార్టీకి దూరంగా ఉంటూ తటస్థంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆయనతో సమావేశమయ్యారు. టీడీపీలోకి రావాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దాంతో టీడీపీలో చేరేందుకు సుభాని సుముఖత వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుభానితో పాటు తనయుడు షేక్ గౌస్, పలువురు మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలతో టీడీపీలో చేరనున్నారు.

నేడు గుంటూరు నుంచి అనుచరులతో ర్యాలీగా ఉండవల్లికి...

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేశ్ సమక్షంలో ఆ పార్టీలో చేరేందుకు నంబూరు సుభాని అనుచర వర్గంతో సమాయత్తమయ్యారు. బుధవారం ఉదయం పది గంటలకు బస్టాండ్ సెంటర్ నుంచి ఉండవల్లికి ద్విచక్రవాహనాలు, కార్లతో ర్యాలీగా బయల్దేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తూర్పు నియోజకవర్గంలో అన్ని డివిజన్‌ల నుంచి నాయకులు, కార్యకర్తలతో పాటు అనచరవర్గాన్ని సమీకరిస్తున్నారు.

శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్

- వెయిటింగ్ లిస్టు టిక్కెట్లన్ని దాదాపుగా క్లియర్
- గతంలో తిరుపతి ఛార్ట్ తర్వాత బుకింగ్‌కు నోఛాన్స్

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): నిత్యం త్రివేండ్రం సెంట్రల్ - సికింద్రాబాద్ మధ్యన ప్రయాణిస్తున్న నెంబరు.17229 శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్ సౌకర్యాన్ని సదరన్ రైల్వే కల్పించింది. ఈ రైలుకు ఇప్పటివరకు తిరుపతి చివరి ఛార్టింగ్ స్టేషన్‌గా ఉన్నది. దీని వలన గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో ఖాళీలు వస్తున్నప్పటికీ బుకింగ్ చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఈ విషయాన్ని గత కొంతకాలంగా జెడ్‌ఆర్‌యూసీసీ, డీఆర్‌యూసీసీ సభ్యులు రైల్వేకి నివేదిస్తున్నా ఆలకించడం లేదు. ఎట్టకేలకు సదరన్ రైల్వే స్పందించి గుంటూరులో మంగళవారం నుంచి కరెంట్ బుకింగ్ సదుపాయాన్ని ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని వలన తిరుపతి ఫైనల్ ఛార్టింగ్ అయిపోయిన తర్వాత వెయిటింగ్ లిస్టు టిక్కెట్‌లు క్లియర్ అయిపోయి ఖాళీలు ఉంటే అవి కరెంట్ బుకింగ్‌కు అందుబాటులోకి వస్తాయి. వాటిని మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు గుంటూరులో బుకింగ్ చేసుకొనే సదుపాయం ఇకపై ప్రయాణీకులకు ఉంటుంది. ఈ కారణంగా అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లే వారికి కరెంట్ బుకింగ్‌లో ఖాళీలుంటే వాటిని రిజర్వు చేసుకొనే అవకాశం ఉంటుంది.

కాగా చెన్నై - శ్రీ మాతా వైష్ణోదేవి కాత్రా అండమాన్ ఎక్స్‌ప్రెస్‌కి ఇప్పటివరకు న్యూగుంటూరు రైల్వేస్టేషన్‌లో రిమోట్ లొకేషన్ కోటా లేదు. దీని వలన స్లీపర్ క్లాస్ టిక్కెట్ బుకింగ్ చేసుకొన్న తొలి టిక్కెట్ నుంచే ఆర్‌ఎల్ డబ్ల్యూఎల్-1 నుంచి ప్రారంభమౌతుంది. ఒంగోలు నుంచి రిమోట్ లొకేషన్ ఉన్నా అక్కడ నుంచి బుకింగ్ చేసుకోవడానికి బెర్తులు లేవు. దీంతో ఇక్కడినుంచి న్యూఢిల్లీ, కాత్రా వెళ్లే వారు చెన్నై సెంట్రల్ నుంచి బుకింగ్ చేసుకొని బోర్డింగ్ న్యూగుంటూరు పెట్టుకొనేవారు. దీని వలన ప్రయాణీకులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని కూడా జెడ్‌ఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు ఉప్పులూరి శశిధర్‌చౌదరి రైల్వేబోర్డుకు నివేదించారు. దీనిపై స్పందించిన బోర్డు ఆగస్టు నెల రెండో వారం నుంచి ఈ రైలుకు చెన్నై సెంట్రల్ నుంచి న్యూగుంటూరు వరకు జనరల్ కోటా పెట్టారు. దీని వలన స్లీపర్‌క్లాస్ బెర్తులు 95 వరకు అందుబాటులోకి వచ్చాయి. అలానే థర్డ్ ఏసీ బెర్తులు 60 అందుబాటులోకి వచ్చాయి. ఈ సదుపాయం వలన ప్రయాణీకులకు ఆర్థికంగా నష్టం తగ్గుతుంది.

రూ.1.68 లక్షల సిగరెట్లు స్వాధీనం


గుంటూరులో విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న అనుమతి లేని సిగరెట్లు

గుంటూరు సిటీ, ఏప్రిల్ 16: గుంటూరు నగరంలోని హౌసింగ్ బోర్డుకాలనీలో అనుమతులు లేని, నిషేధించబడిన సిగరెట్స్ అమ్ముతున్నారనే సమాచారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సుమెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆదేశాల మేరకు మంగళవారం దాడులు నిర్వహించారు. విజిలెన్సు ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ దాడుల్లో రూ.1.68లక్షల విలువైన అనుమతులు లేని, నిషేధిత సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కోవి మాల్యాద్రి వీటిని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

గురజాలటౌన్, ఏప్రిల్16: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని దైదలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేతావత్ శ్రీనునాయక్(36) వ్యవసాయ కూలీ పనులతోపాటు విద్యుత్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో పంచాయతీకి సంబంధించిన మోటారు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్‌సరఫరా జరగడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయాడు. కుటుంబసభ్యులు గమనించి అతడ్ని గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

ఉపాధిపనులు చేస్తూ గుండెపోటుతో కూలీ మృతి


కొండూరు కోటయ్య

దుగ్గిరాల, ఏప్రిల్16: ఉపాధిహామీ పనికి వెళ్లి కూలీ మృతిచెందిన ఘటన మండల గ్రామం ఈమని లో జరిగింది. మంగళవారం ఉదయం మున్నంగి అడ్డరోడ్డులో పంటకాల్వకు పనులు చేస్తున్నారు. కాల్వతవ్వుతూ కొండూరు కోటయ్య(58) అస్వస్థతకు గురై ఇంటి కి వెళ్లి ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెబుతూనే కుప్పకూలిపోయాడు. తెనాలి వైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు ధ్రువీకరించారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

యడ్లపాడు, ఏప్రిల్ 16: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు మంగళవాం అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన కీర్తి రాంబాబు, లింగారావుపాలెం గ్రామానికి చెందిన ఒంటిపులి అంకమ్మరావులు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు నిర్వహించారు. రాంబాబు వద్ద 22 క్వార్టర్ మద్యం సీసాలు, అంకమ్మరావు వద్ద 10 క్వార్టర్ సీసాలను గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే యడ్లపాడు గ్రామానికి చెందిన రాంబాబు వద్ద 250 క్వార్టర్ సీసాలు దొరకగా వైసీపీ నాయకుల ఒత్తిడితో 22 సీసాలు మాత్రమే దొరికినట్లుగా పోలీసులు కేసు నమోదుచేసినట్లు తెలుస్తోంది. రాంబాబు వైసీపీ సానుభూతి పరుడు కావడంతోపాటు అతని బాబాయి కుమారుడు ఎంపీటీసీ సభ్యుడు కూడా కావడంతో పోలీసులపై వత్తిడి తెచ్చి కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

88,620 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 68,903 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 88,620 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 64,678 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	17000
నెంబరు. 5	8600	15000
273	9500	14000
341	8500	13200
4884	8500	13200
సూపర్ 10	9000	13000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19000
బ్యాడిగి	8000	14000
దేవనూరు డీలక్స్	8500	13000
తెల్లకాయలు	5000	10500

ట్రాక్టరు బోల్తా.. మహిళ మృతి


కృపావతి మృతదేహం

ముప్పాళ్ళ ఏప్రిల్ 16: కూలీలను తీసుకొని పొలం పనులకు వెళుతున్న ట్రాక్టరు బోల్తా పడిన ప్రమాదంలో ఓ మహిళా కూలీ మృతిచెందగా నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తురకపాలెం గ్రామానికి చెందిన నాగోతు హృదయరాజు తన పొలంలో పనిచేయించేందుకు ముప్పాళ్ళ శివారు, కొంకావారిపాలెం గ్రామానికి చెందిన నలుగురు మహిళలను తన ట్రాక్టర్ ఇంజనుపై కూర్చొబెట్టుకొని తీసుకువెళుతున్నాడు. తురకపాలెం గ్రామ పొలిమేర సమీపంలోకి రాగా బ్రేక్ సరిగా పడకపోవడంతో ట్రాక్టరు రోడ్డుపక్కన కాల్వలోకి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో రైతు హృదయరాజుతో సహా మహిళాకూలీలకు గాయాలయ్యాయి. వారిని వెంటనే నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన శిరిగిరి కృపావతి (27) మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించామని, కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు కృపావతి కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తులు ముప్పాళ్ళ పోలీసుసేషన్ ముందు రోడ్డుపై ధర్నా చేశారు. ఎస్ఐ హజరత్తయ్య ఇరువర్గాలతో మాట్లాడి సమస్య పరిష్కరించడంతో వారు ధర్నా విరమించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.04
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	132, 141,152
చికెన్ విత్ స్కిన్	252.00
చికెన్ స్కిన్ లెస్	262.00




దుర్గిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాచర్ల కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి

ఆదరించండి.. అండగా ఉంటా..

● ఎన్నికల ప్రచారంలో మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

దుర్గి, ఏప్రిల్ 16: రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలందరికీ అండగా ఉంటానని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తేరాల, పోలేపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో గూండాయిజం, రౌడీయిజం, అరాచకశక్తులు రాజ్యమేలాయన్నారు. ప్రజలందరినీ ఇబ్బంది పెట్టి పైశాచిక ఆనందం పొందారన్నారు. భూకబ్జాలు, దందాలు, సెటిల్‌మెంట్లు, అక్రమమద్యం, గంజాయి వంటి వాటితో మాచర్ల నియోజకవర్గాన్ని పిన్నెల్లి సోదరులు మరో చంబల్ లోయ చేశారని మండిపడ్డారు. వారి ఆగడాలకు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేసేందుకు నేనున్నానని అన్నారు. ప్రజలంతా టీడీపీ వైపు ఉండాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, కేశవరెడ్డి, జానకి రామయ్య, ఎలీషాబాబు, గంగుల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

మాచర్లటౌన్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు క్షేత్రస్థాయి నుంచి కార్యకర్తలు, నాయకులు కలిసిమెలిసి పనిచేయాలని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్యలు కోరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ముఖ్య నేతలతో వారు సమావేశమయ్యారు. కూటమిలోని జనసేన, బీజేపీ కార్యకర్తలను కలుపుకొని ప్రచారం నిర్వహించాలని, అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో కొమెర దుర్గారావు, నేరేటి వీరస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, గుండాల శ్రీనివాస్, జనసేన నేత పులి హరి, గుండెబోయిన సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని 28, 29 వార్డుల్లో ఇంటింటి ప్రచారం..

పట్టణంలోని 28, 29 వార్డుల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీని వీడి సయ్యద్ జాన్‌కు సంబంధించిన 15 కుటుంబాలు, మాజీ కౌన్సిలర్ పఠాన్ భద్రుఖాన్‌కు చెందిన 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి బ్రహ్మారెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కారంపూడి : కారంపూడి పట్టణానికి చెందిన వడ్డెర సామాజిక వర్గీయులు బత్తుల రాముడుతోపాటు 15 వైసీపీ కుటుంబాలు మంగళవారం ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. వెల్దుర్తిలోని తన నివాసంలో కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఎన్నికల ప్రచారంలో బ్రహ్మారెడ్డి సతీమణి, కుమారుడు..

మాచర్ల రూరల్/వెల్దుర్తి: మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ రెండో లైనులో జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి, వెల్దుర్తి మండలంలోని లోయపల్లిలో బ్రహ్మారెడ్డి కుమారుడు గౌతమ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డిలను గెలిపించాలని కోరారు.

ముస్లింల సంక్షేమానికి కృషి చేసింది టీడీపీయే

దాచేపల్లి, ఏప్రిల్ 16: ముస్లింల సంక్షేమానికి పాటుపడింది టీడీపీయేనని పల్నాడు జిల్లా టీడీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలి అన్నారు. మంగళవారం నారాయణపురంలోని టీడీపీ కార్యాలయంలో గురజాల నియోజకవర్గ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముస్లిం మైనారిటీలకు టీడీపీ అమలుచేయబోయే పథకాలను కార్యక్రమాలను వివరించారు. కూటమి అభ్యర్థులైన యరపతినేని శ్రీనివాసరావు, శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని ముస్లిం నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా హాఫీసాబ్, నాయబ్ అబ్దుల్లా, షేక్ అహ్మదా, వలి, పఠాన్ మీరావలి, కౌన్సిలర్ లంబు జాని, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు ముగింపు పలుకుదాం

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్
● అచ్చంపేట మండంలో టీడీపీలోకి భారీగా చేరికలు
● పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రవీణ్



టీడీపీలో చేరిన అచ్చంపేటలోని తూర్పు బజారుకు చెందిన ముస్లింలు

అచ్చంపేట, ఏప్రిల్ 16 : రాష్ట్రంలో సాగుతున్న అరాచక, రాక్షస పాలనకు ముగింపు పలుకుదామని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం అచ్చంపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని వైసీపీ శ్రేణులు పలువురు టీడీపీలో చేశారు. భాష్యం ప్రవీణ్ వీరందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎస్‌కే మాబూవలి ఆధ్వర్యంలో ఎస్‌కే పాతిమా, ఎస్‌కే ఖాశింబీ, ఎస్‌కే కరిమూన్ బీ, షాహినాబీ, ఎస్‌కే బాజీ, జీ ఏడుకొండలు, ఎం నారాయణ, నాగార్జున, నాగ బాబు తదితరులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, వెని గండ్ల కోటయ్య, ఎస్‌కే కాసుల, డిస్కోవలి, గంధం కోటేశ్వరరావు,బుజ్జిబాబు, తిరువాయిపాటి ఆంజనేయులు, సాంబశివ రావు, గొర్రెపాటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్‌ఆర్ సెంటర్‌లో అన్నం శ్రీను, వాగొడ్డు ఎస్టీ కాలనీలోని మొగిలి శ్రీను టీడీపీలో చేరారు.

అమరావతి : మండల పరిధిలోని అత్తలూరు గ్రామంలో భాష్యం ప్రవీణ్ సమక్షంలో గ్రామ మాజీ సర్పంచ్, వైసీపీ నాయకుడు తిరుమలకొండ అంకమరాజుతో పాటు మరో 10 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వీరికి ప్రవీణ్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు..

క్రోసూరు : రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తేనే భవిష్యత్ ఉంటుందని భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య అన్నారు. మంగళ వారం రాత్రి మండలంలోని ఆవులవారిపాలెంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ - 6 పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. జాబ్ రావాలంటే బాబు రావాలన్న విషయాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగి గుర్తుంచుకోవాలన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయనుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్‌ను, ఎంపీ అభ్యర్థిగా శ్రీకృష్ణ దేవ రాయలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వారివెంట మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, ఆవులవారిపాలెం టీడీపీ నేతలు అల్లరి సుధాకర్, కోలా సుభాష్ చంద్రబోస్, పలువురు జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బెల్లంకొండ : ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడుకు రెండు కళ్ళు లాంటివని పెదకూరపాడు నియోజక వర్గ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య అన్నారు. మంగళ వారం రాత్రి బెల్లంకొండ మండలంలోని పాపాయపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా పాపాయపాలెం గ్రామంలో గల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీపాలనలో రాష్ట్రం అభివృద్ధికి ఎలాంటి నోచుకోక పోగా, అప్పుల ఊబిలో కూరుకు పోయిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు జరిగినా పట్టించుకొనే వారే లేరని విమర్శించారు. ఒక్కసారి ఆలోచించి టీడీపీకి ఓటు వేయండి, ఐదు సంవత్సరాల పాటు భాష్యం ప్రవీణ్ మీకు సేవకుడిగా ఉంటాడని, నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి పెద్ద కొడుకుగా అన్ని సమస్యలను పరిష్కరిస్తాడని ఆమె అన్నారు. పెదకూరపాడు నియోజక వర్గాన్ని గెలిపించి చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాలని ఆమె సూచించారు. అనంతరం బీసీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలోని పథకాలను, సూపర్‌సిక్స్ గ్యారెంటీలను, 50 ఏళ్లకే పింఛన్ అంశాన్ని ప్రజలకు వివరించారు.

ప్రచార కార్యక్రమంలో టీడీపీ నేతలు పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, ఓర్సు ఆనంద్, ప్రసాదరావు, ఏడుకొండలు, శ్రీనివాస రాసరావు, రాజేష్, అక్కల వెంకట రామిరెడ్డి, వెన్నా సీతారామిరెడ్డి, డాక్టర్ హనుమంతరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు, హనుమంతరావు నాయక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆవులవారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భాష్యం లావణ్య, దీప్తి



భాష్యం ప్రవీణ్ సమక్షంలో టిడీపీలో చేరిన మాజీ సర్పంచ్ తదితరులు



టీడీపీలో చేరిన వారితో యరపతినేని శ్రీనివాసరావు

యరపతినేని సమక్షంలో

టీడీపీలోకి భారీగా చేరికలు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 16: పట్టణంలోని 6వ వార్డుకు చెందిన ఎస్టీ, బీసీ సామాజివర్గాలకు చెందినవారు మంగళవారం వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగింది. వీరికి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. బాణావత్ విజయనాయక్, వడితె లక్ష్మీభాయి, మల్లేశ్వరి భాయి, స్వాతి భాయి, మూడావత్ లక్ష్మీభాయి, వడితె దేవిభాయి, శీలం బాలమ్మ, బంకా బుజ్జి, చల్లగుండ్ల సరోజిని, గుండా వెంకటేష్, దత్తుల పుల్లమ్మ, వడితె తిరుపతమ్మ, మరికొన్ని కుటుంబాలవారు టీడీపీలో చేరారు. పాండు రంగ శ్రీను, కొమ్మినేని రామచంద్రరావు, బిజిలి వెంకటరావు, వల్లెపు రామకృష్ణ, సాంబశివరావు, పిల్లి చెన్నారావు, జమ్మిశెట్టి రామకృష్ణ, మొగిలి కొండలు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి బోయల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

వాల్మీకి బోయలకు అండగా ఉంటా..

● సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఏప్రిల్ 16: పట్ట ణంలో మంగళవారం వాల్మీకి బోయల ఆత్మీయ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో వాల్మీకి బోయలకు అండగా ఉంటానని అన్నారు. వాల్మీకి బోయల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలను గెలిపించాలని కన్నా పిలుపు నిచ్చారు. సమావేశంలో పలువురు వాల్మీకి, బోయ సంఘ నాయకులు, వాల్మీకులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ: గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఓటువేసి గెలిపించాలని సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలం లోని లంకెళకూరపాడులో కన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ..

రాజుపాలెం: మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో ముది రాజుల ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కుల, మత ప్రాంతా, పార్టీలకు అతీతంగా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య,డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, నరసింహరావు, ముదిరాజుల సంఘం నేతలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్

మాచర్లటౌన్, ఏప్రిల్ 16: మాచర్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన నియోజకవర్గస్థాయిలో అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈనెల 28న జరుగనున్న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం రోజున అప్రమత్తంగా ఉండాలన్నారు. అదనపు బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పారిశుధ్యం, డ్రెయినేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టిసారించాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖాధికారులూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కేసీపీ అధికారుల సాయంతో రథం మరమ్మతులను చేయించాలన్నారు. దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు భోజనం, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. తక్షణ వైద్యసాయం కోసం 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని, వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.

అభ్యర్థుల నామినేషన్ సందర్భంలో అప్రమత్తంగా ఉండాలి..

18వ తేదీ నుంచి అభ్యర్థుల నామినేషన్‌ల కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా సమయంలో తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ శాఖాధికారులకు వివరించారు.

ముస్లింల ద్రోహి మహేష్‌రెడ్డి

● టీడీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అమీర్ అలీ

గురజాలటౌన్, ఏప్రిల్ 16: ముస్లింల ఓట్లను అడిగే హక్కు వైసీపీకి లేదని టీడీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో స్థానిక ముస్లింలతో సమావేశమయ్యారు. అమీర్ అలీ మాట్లాడుతూ గురజాల నియోజక వర్గంలో ముస్లింల ద్రోహి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అని అన్నారు. మహేష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ముస్లింలను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ముస్లింలపై దాడులు పెరిగాయన్నారు. టీడీపీ నేతలు బీజేపీతో పొత్తు పెట్టుకున్నారని, కూటమి అధికారంలోకి రాగానే ముస్లింల రిజర్వేషన్ ఎత్తివేస్తారని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, అదంతా అవాస్తమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు లావు కృష్ణదేవరాయలు, యరపతినేని శ్రీనివాసరావులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో నజీమూన్, అబ్దుల్లా,షేక్ బషీర్, మాబు, షరీఫ్, అబ్దుల్లా, సాధిక్, మున్నా పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తాం

దాచేపల్లి, ఏప్రిల్ 16: పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు వేయలేని వృద్ధులు, వికలాంగులు ఇంటివద్దనే ఓటు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పిస్తామని గురజాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రమణాకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దాచేపల్లి మండల పరిషత్ మీటింగ్ కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి రమణాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు నమోదు క్లెయిమ్‌లను పూర్తిచేయాలని రమణాకాంత్‌రెడ్డి ఆదేశించారు.

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

● 136 గ్రాముల బంగారం స్వాధీనం

గురజాలటౌన్, ఏప్రిల్ 16: పలు గృహాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురుని గురజాల పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ బాల కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ.. గత నెలలో బూడిద శ్రీనివాసరావు ఇంట్లో లేని సమయంలో రూ. 5 లక్షల విలువైన 64 గ్రాముల బంగారు చోరీ అయినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. నిందితుల కోసం గాలింపు చేపట్టగా మంగళ వారం మధ్యాహ్నం పులిపాడు వద్ద ముగ్గురు అనుమానితులను అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులు షేక్ బాబావలి (కారంపూడి మం డలం మిర్యాల), సరికొండ మహేష్, వడ్డె పవన్ (తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌జిల్లా నవాబ్‌పేట) గుర్తించామన్నారు. వారి వద్ద నుంచి 156 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. బుధవారం కోర్టులకు హాజరుపరచనున్నట్లు తలిపారు. ఈకేసు చేదనలో ప్రతిభ కనబరిచిన ఎస్‌ఐలు అనంతకృష్ణ, సౌందర్ రాజన్, ఏఎస్‌ఐ కోటేశ్వరరావు, కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు ప్రశంసించినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

185 మంది వలంటీర్ల రాజీనామా

నకరికల్లు, ఏప్రిల్ 16: నకరికల్లు మండలంలో 185 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో జీ.దయామణి మంగళవారం తెలి పారు. గ్రామాల వారీగా నకరికల్లులో 31 మంది, రూపెనగుంట్లలో 27, దేచవరంలో 24, కండ్లకుంటలో 20, చీమలమర్రిలో 18, గుండ్లపల్లిలో 17, నరసింగపాడులో 16, కుంకలగుంటలో 12, చాగల్లులో 10, చేజర్లలో 10 మంది రాజీనామా లేఖలను అందజేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 335 మంది వలంటీర్లు ఉండగా 185 మంది రాజీనామా చేయటంతో ప్రస్తుతానికి 150 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు.

రెంటచింతల: మండలంలోని గోలి, రెంటచింతల గ్రామాలకు చెందిన 49 మంది వలంటీర్లు రాజీనామాలు సమర్పించారని ఎంపీడీవో పి.శంకరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే వారిలో 9 మంది రాజీనామాలు మాత్రమే ఆమోదించామని, 40 మంది ప్రభుత్వానికి అందచేయాల్సిన వస్తువులను అందచేయలేదన్నారు.

వెల్దుర్తి: మండల పరిధిలో 55 మంది వలంటీరు రాజీనామా చేసి, ఆయా లేఖలను మండల పరిషత్ కార్యాలయంలో అందించారు.

దాచేపల్లి: దాచేపల్లి నగర పంచాయతీలో సచివాలయం-1, 2, 3లకు చెందిన 9 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు నగర పంచాయతీ కమిషనర్ నారాయణరావు తెలిపారు.

దుకాణాలకు నిప్పు పెట్టిన దుండగులు

● రూ. 3.5 లక్షల ఆస్తి నష్టం ● పోలీసులకు బాధితుల ఫిర్యాదు

మాచవరం, ఏప్రిల్ 16: మండలంలోని మోర్జంపాడు గ్రామంలో రెండు దుకాణాలు దగ్ధమైన సంఘటనలో సుమారు 3 లక్షల 50 వేల రూపాయల ఆస్తి నష్టమైంది. దీనికి సంబంధించి సేకరించిన వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన కుర్రా వెంకట రమణ చిల్లర దుకాణం, మేకల గోవిందయ్య పంచర్ల షాపులను ప్రాథమిక పాఠశాల ఎదురుగా వున్న రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పంటించడంతో షాపు పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ. 3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు గోవిందయ్య తెలిపారు. చిల్లర దుకాణం పాక్షికంగా దహనం కాగా రూ.50 వేల వరకు ఆస్తినష్టం జరిగినట్లు వెంకటరమణ తెలిపారు. షాపులు దహనమవుతున్నాయని స్థానికులు వెంటనే పిడుగురాళ్ల ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా, ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. వ్యక్తిగత కక్షతోనే దుకాణాల సమీపంలో వున్న ముగ్గురు వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా ఫిర్యాదు స్వీకరించామని, అయితే ఇంకా కేసు నమోదు చేయలేదని తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య

పార్టీకి రుణపడి ఉంటా ..

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య

దుర్గి, ఏప్రిల్ 16: గ్రామస్థాయి నేతగావున్న తనను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవిని అందించిన టీడీపీకి రుణపడి ఉంటానని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు. ఇటీవల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శి ఉత్తర్వులు అందుకున్న అంజయ్యను మంగళవారం కూటమి నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పార్టీలో కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కకి టీడీపీ సముచితస్థానం కల్పిస్తుందని, అందుకు నిదర్శనం తానేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ముందుగా అంజయ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జానకి రామయ్య, పగడాల చెన్న, నూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య, కటకం రామారావు, మేకల రామారావు, రాయపాటి చిన్న, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మేకల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు..

బెల్లంకొండ, ఏప్రిల్ 16 : మండల కేంద్రమైన బెల్లంకొండలో మంగళవారం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో యాదవ బజారులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణదేవరాయలను, పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే బెల్లంకొండ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తారని ఆయన తెలిపారు. మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బెల్లంకొండ సుభానీ, పెద్ద హయాం, పాపయ్య, తెల్లమేకల నాగేశ్వరరావు, గురవయ్య, బుల్లెక్కయ్య తెల్లమేకల మల్లికార్జునరావు, వీరాస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



కల్యాణోత్సవ వేడుకల ఏర్పాట్లలో పాల్గొన్న కోలాట బృందం

సీతారాముల కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

నరసరావుపేట, ఏప్రిల్ 16: సీతారాముల కల్యాణోత్సవానికి భక్తులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పల్లెలు, పట్టణాల్లో వాడ వాడలా రాములోరి కల్యాణానికి పందిళ్లు ఏర్పాటుచేశారు. సీతారాముల దేవాలయాలను ఉత్సవాలకు ముస్తాబు చేశారు. జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని పట్టాభిరామ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం శ్రీరాముని పొన్న రథంపై ఊరేగింపు మంగళవారం ఘనంగా జరిగింది. దేవాలయంలో మహిళలు స్వామి కల్యాణానికి తలంబ్రాలు సిద్ధం చేశారు. అయా కార్యక్రమాల్లో ఆలయ ట్రస్టీ, మునిసిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా దంపతులు పాల్గొన్నారు. పట్టాభిరామ స్వామి, సీతారామస్వామి దేవాలయాలు, అరండల్‌పేటలోని ఆంజనేయస్వామి, నవోదయనగర్, అరండల్‌పేటలోని రామాలయాలు, పట్టణాలు, గ్రామాలలోని రామాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలలో సీతారాముల కల్యాణోత్సం ఘనంగా నిర్వహించనున్నారు.



అసిస్ట్ కార్యాలయంలో సైకిళ్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

బొల్లాపల్లి, ఏప్రిల్ 16: మండలంలోని అసిస్ట్ కార్యాలయంలో మంగళవారం ఐఎస్‌పీ ఇటలీ వారి సహకారంతో 36మంది హైస్కూల్ వెళ్లే విద్యార్థులకు రూ.2.16 లక్షలు విలువ చేసే సైకిళ్లను అసిస్ట్ మండల కో-ఆర్డినేటర్ ఆళ్ల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్‌గా హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేని బొల్లాపల్లి మండలంలోని 15 గ్రామాలకు చెందిన హైస్కూల్ ఆడపిల్లలను గుర్తించి సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో అసిస్ట్ కార్యకర్తలు బీ కమలానాయక్, ఎం.ఆదిలక్ష్మి, ఎస్ వెంకయ్య, సీహెచ్ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

కొచ్చెర్లలో రేషన్ సరుకులు పంపిణీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఎండీయూ వాహనంలో రేషన్ పంపిణీ చేస్తున్న ఆపరేటర్

కొచ్చెర్ల (ఈపూరు), ఏప్రిల్ 16: మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీ మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని 14వ నంబరు రేషన్ షాపు పరిధిలో డీలర్ మారడంతో పంపిణీ నిలిచిపోయింది. ఆ విషయాన్ని ఆంధ్రజ్యోతిలో ఇంకా అందని ఏప్రిల్ నెల రేషన్ కథనంకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఎండీయూ ఆపరేటర్ ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు. గ్రామంలో 900 మంది కార్డు దారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయాల్సి ఉంది.

కాలవలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



పత్తి శ్రీనాథ్ (ఫైల్ ఫొటో)

బొల్లాపల్లి, ఏప్రిల్ 16: మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన పత్తి శ్రీనాథ్ ఈ నెల 14న ఒంగోలు మేజరు కెనాల్‌లోదిగి గల్లంతైన విషయం తెలిసిందే. కాగా శ్రీనాథ్ మృతదేహాన్ని మండలంలోని గుంట్లపల్లి వద్ద గుర్తించి బయటకు తీశారు. శ్రీనాథ్ మృతదేహాన్ని గ్రామానికి తరలించారు.



చిలకలూరిపేటలో కవాతు జరుపుతున్న బీఎస్‌ఎఫ్ దళాలు

గొడవల్లో తలదూర్చి జీవితాలు నాశనం చేసుకోవద్దు

● వినుకొండ రూరల్ సీఐ సుధాకర్‌రావు

శావల్యాపురం, ఏప్రిల్ 16: విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు ఎన్నికల గొడవల్లో తలదూర్చి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావు అన్నారు. భద్రతాబలగాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని శానంపూడి, ముండ్రువారిపాలెం గ్రామాల్లో కేంద్ర బలగాలతో సోమవారం మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘా తం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ రోజు 144సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు బజార్లలో గుంపులుగా ఉండరాదన్నారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలకు ప్రేరేపించినా, ఏవైనా ఇతర సమస్యలున్నా వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు నగదు, మద్యం అక్ర మ రవాణాలకు పాల్పడితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఆయ నతోపాటు ఎస్ఐ చల్లా సురేష్, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో

చిలకలూరిపేట, ఏప్రిల్ 16: రానున్న ఎన్నికలను పురస్కరించుకొని పట్టణంలోని కొన్ని ప్రధాన ప్రాంతాల్లో మంగళవారం బీఎస్ఎఫ్ దళాలు కవాతు నిర్వహించాయి. స్థానిక అర్బన్ పోలీసు స్టేషన్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ కవాతు సంజీవనగర్, ఆది ఆంధ్రా కాలనీ, సుగాలీ కాలనీ, కృష్ణ నగర్, ఎన్‌టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో నరసరావుపేట డీఎస్పీ వర్మ, అర్బన్ సీఐ పీ రమేష్, అర్బన్ ఎస్ఐలు పుల్లారావు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 16: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మంగళవారం మండలంలోని కోటప్పకొండ వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం వారి వేద పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణ క్రియాత్మక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల అగ్ని ప్రమాదాలను నివారించే విధి విధానాలను వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి ఎంవీ సుబ్బారావు, సిబ్బంది శ్రీనివాసరావు, కిరణ్, ప్రసాదు, సతీష్‌బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఓటు సదుపాయం కల్పించాలి: తహసీల్దార్

నూజెండ్ల, ఏప్రిల్ 16: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేకంగా గుర్తించాలని ఎన్నికల సహాయ అధికారి తహసీల్దార్ సయ్యద్ నయూం అహమ్మద్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నయూం అహమ్మద్ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వరకు వచ్చి ఓటు వేయలేనటువంటి ప్రత్యేకంగా హోమ్ ఓటింగ్ విధానాన్ని ఈ ఎన్నికల్లో అమలు చేస్తారన్నారు. ఈ విషయంపై ఓటర్లకు, రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సాంబ శివరావు, రవీంద్ర, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులను పట్టించుకోని ప్రభుత్వం

● కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు



జీవీ, మక్కెన, లీలావతిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

వినుకొండ, ఏప్రిల్ 16: ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోని దుర్మార్గపు ప్రభుత్వం జగన్‌రెడ్డి ప్రభుత్వమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్లో ప్రైవేటు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. జీవీ మాట్లాడుతూ కరోనా సమయంలో గానీ, తర్వాత గానీ వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులను పట్టించుకున్న దాఖలాలే లేవని, శివశక్తి ఫౌండేషన్ ద్వారా తాను చేసిన సహాయ, సహకారాలను కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులకు అందించలేదన్నారు. రానున్న కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జీవీ దంపతుల ను, మక్కెనలను ప్రైవేటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

వినుకొండ, ఏప్రిల్ 16: టీడీపీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గంలోని ఈపూరు మండలం ముప్పాళ్ళ నుంచి 15 కుటుంబాలు, బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల నుంచి 5 కుటుంబాలు మంగళవారం పట్ట ణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. వీరిని ఉమ్మడి కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, కుమారుడు హరీష్‌బాబులు సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ టీడీపీ పేదల పార్టీ అని, పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి, ఏప్రిల్ 16: మండలంలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు బుచ్చిబాబు, మరియబాబు, దానమ్మ, కాంతమ్మ, రాణిలు వినుకొండ టీడీపీ కార్యాలయంలో జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● వినుకొండ, ఏప్రిల్ 16: మండలంలోని కొప్పుకొండలో వైసీపీ నుంచి 30 కుటుంబాలవారు జనసేన పార్టీలో చేరారు. జనసేన ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొప్పుకొండలో బహిరంగసభను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వైసీపీకి కంచుకోట లాంటి కొప్పుకొండలో జనసేన నేత నాగశ్రీను ఆధ్వర్యంలో కొత్తగా పార్టీలోకి చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కోలా చిన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డులో ప్రచారం

వినుకొండ టౌన్, ఏప్రిల్ 16: పట్టణంలోని 19వ వార్డులో కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. జీవీ మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి అడ్డదారుల్లో నియమించిన అధికారులందరినీ వెంటనే తొలగించాలని, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ వాసుదేవరెడ్డిని తక్షణం బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీడీపీతోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కూటమికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు.



టీడీపీ కండువాలు కప్పుతున్న శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి, హరీష్‌బాబు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దోచుకున్న దగాకోరు జగన్

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 16: రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని కూడా దోచుకున్న దగాకోరు ముఖ్యమంత్రి జగన్ అని మాజీ మంత్రి, చిలకలూరిపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి శాసన సభ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది ఉన్న భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు జగన్ తీరని అన్యాయం చేశారన్నారు. వారి సంక్షేమానికి తూట్లు పొడుస్తూ భవన నిర్మాణ కార్మికులను దయనీయమైన పరిస్థితుల్లోకి నెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే వారిని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. తన అసమర్థ, చేతగాని విధానాలతో నిర్మాణరంగాన్ని నమ్ముకున్న లక్షల మందిని రోడ్డున పడవేశారని, ఇసుక లేక పనులు జరక్క ఆత్మహత్యలు చేసుకున్న నిర్మాణ కార్మికుల కుటుంబాలను కనీసం ఆదుకోలేదని విచారం వ్యక్తంచేశారు. 20019 నుంచి పెండింగ్‌లో పెట్టిన పరిహారాలన్నీ తక్షణమే చెల్లించాలన్న న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేసిన వారిపై పోలీసు కేసులు పెట్టించిన నిరంకుశ పాలన జగన్‌ది అని దుయ్యబట్టారు. 2019నుంచి ప్రమాదాలు, అనారోగ్యాలతో మరణించిన భవన నిర్మాణ కార్మికులను మానవతా దృక్పథంతో కూడా ఆదుకోలేదన్నారు. దొడ్డిదారిన కాజేసిన వందల కోట్ల రూపాయల కార్మికుల సొమ్మును తిరిగి వారికి జమ చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలన్నీ పునరుద్ధరించాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారిన తరువాత వారందరికీ తప్పక మంచి రోజులు వస్తాయని ప్రత్తిపాటి అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మహాశక్తి పథకంతో మహిళలకు మేలు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 16: మహాశక్తి పథకంలో చంద్రబాబు ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం, ఆడ బిడ్డలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ప్రతిరోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలకు మహాశక్తి పథకం ఒక వరంలా మారనున్నదని మాజీమంత్రి, చిలకలూరిపేట టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని 20, 21 వార్డుల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావం, సూపర్-6 పథకాలపై ప్రత్తిపాటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అనంతరం కుటుంబ సాధికార సారధులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు పరిపాలన రాష్ట్ర పునఃర్నిర్మాణానికి ఎంతో అవసరమని, వైసీపీ ప్రభుత్వంలో మసక బారిన చిలకలూరిపేట ప్రతిష్ఠను సగర్వంగా నిలబెడతామని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణ దేవరాయలను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, జీడీసీసీబీ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిరు వ్యాపారులకు భవిష్యత్ గ్యారెంటీ కరపత్రం అందిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి, జీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు

టీడీపీ పథకాలపై ప్రచారం

జగ్గాపురం (యడ్లపాడు), ఏప్రిల్ 16: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని జగ్గాపురం, యడ్లపాడు గ్రామాలలో మంగళవారం సూపర్ సిక్స్ పథకాలపై ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే ఆరు పథకాల గురించి వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పథకాల వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. జగ్గాపురంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయల టీం సభ్యులు, గ్రామపార్టీ అధ్యక్షుడు పోపూరి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యడ్లపాడు ఎర్రచెరువు ఎస్సీ కాలనీలో జరిగిన ప్రచార కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పోపూరి రత్తయ్య, ఉప్పలపాటి శీతారామయ్య, గోనుగుంట్ల శ్రీధర్, గోనుగుంట్ల కిరణ్, పోపూరి నాగేశ్వరరావు, వీరాంజనేయులు, కె.వెంకట్రావు, ఎస్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబాకు ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు

సందెపూడి (యడ్లపాడు), ఏప్రిల్ 16: బాబా ఆశీస్సులతో రాష్ట్రానికి త్వరలోనే మంచి రోజులు రాబోతున్నాయని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. యడ్లపాడు మండలం సందెపూడిలోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రత్తిపాటి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలంటే గౌరవం, పేదలపట్ల బాధ్యత, పాపభీతిలేని జగన్ రెడ్డి లాంటి వాళ్లు రాజకీయాల్లోకి రావడం విషాదకరమన్నారు. త్వరలో కూటమి ఏర్పాటు చేయబోయే ప్రజా ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజల కష్టాలు తీరనున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మద్దినీడి రామకృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యకర్తలను కాపాడుకుంటా: డాక్టర్ అరవిందబాబు



వైసీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ అరవిందబాబు, నల్లపాటి రామచంద్రప్రసాదు తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 16: కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కార్యకర్తలను కాపాడుకుంటానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో కాకతీయ కమ్మ సోదరుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. వైసీపీ నుంచి నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలను కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పార్టీలు, కులాలకు అతీతంగా, టీడీపీ జెండాలనే అంజెండాగా పనిచేస్తున్నానని అన్నారు. నాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. తాను అందరివాడినన్నారు. ముందుగా టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు, డాక్టర్ కోడెల శివప్రసారావు, నల్లపాటి వెంకటరామయ్య చౌదరి, విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఇటీవల మృతిచెందిన గుడిపాడుకు చెందిన లగడపాటి అంజిబాబుకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహికకార్యదర్శి నల్లపాటి రామారావు, దండా బ్రహ్మానందం, రావెళ్ళ సత్యనారాయణ, కోడెల అబ్బయ్య, డాక్టర్ నలబోతుల వెంకటరావు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న గోగులపాడు పాఠశాల శ్లాబు



గోగులపాడు పాఠశాలలో పెచ్చులూడిన పైకప్పు

రొంపిచర్ల, ఏప్రిల్ 16: మండలంలోని గోగులపాడు ఎస్సీ కాలనీలోని పాఠశాల భవనం పెచ్చులూడి ప్రమాదకరంగా కనిపిస్తోంది. గతంలో దీని పరిస్థితిని జిల్లా అధికారులకు వివరించారు. అయినా ఈ పాఠశాలకు మరమ్మతులు చేపట్టలేదు. అంతేకాకుండా ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 43 నెంబరు బూత్ పోలింగ్ కేంద్రంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో సుమారు 1100మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్లు ఓటు వేయాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో కూడా ఓటింగ్ సమయంలో పైకప్పు నుంచి పెచ్చులూడిన సందర్భాలు ఉన్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ తేదీ నాటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు. మండల స్థాయిలో మండల ఎన్నికల అధికారి, మండల ఎన్నికల నియమావళి అధికారి ఈ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారో లేదో అనే అనుమాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల పోలీసులు కూడా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అయితే ఈ సమస్యను గుర్తించలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



అడుగంటిన కొత్తపాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామాల చెరువు

అడుగంటిన తాగునీటి చెరువు

● రెండు గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి

నాదెండ్ల, ఏప్రిల్ 16: మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంతో పాటు నరసరావుపేట మండలం లోనిని కొత్తపాలెం గ్రామాలకు చెందిన ఉమ్మడి తాగునీటి చెరువు అడుగంటింది. సుమారు 20 రోజులుగా ఈ రెండు గ్రామాల ప్రజలు సాగు నీటి కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కోటప్పకొండ రోడ్డులో కోటప్పకొండలో కొత్తపాలెం గ్రామ పరిధిలో ఈ చెరువు కొత్తపాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామాలకు ఈ చెరువు నీరే ఆధారం. ఈ చెరువు నీటిని గ్రామస్థులు తాగు నీటితో పాటు ఇతర అవసరాలకు వాడుతున్నారు. రెండు గ్రామాల నుంచి సుమారు రెండు వేల మంది జనాభా, గోవిందపురం మేజరు ద్వారా ఈ చెరువును సాగర్ జలాలతో నింపాల్సి ఉంది. ఐతే చుక్కనీరు కూడా ఈ చెరువుకు రాలేదు. ఐదు రోజుల క్రితం తాగునీటి చెరువులను నింపేందుకు సాగర్ జలాలను విడుదల చేసినా చెరువుకు నీరు రాకపోవటంతో గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గేదెలకు తాగునీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే సాగర్ జలాలతో చెరువును నింపాలని రెండు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

యోగిరెడ్డిపాలెంలో ..

నూజెండ్ల, ఏప్రిల్ 16: మండలంలోని యోగిరెడ్డిపాలెంలో తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలో తాగునీరు సరఫరా చేసే పైపులైన్ పాడైన చోట్ల మరమ్మతులు చేయకపోవటంతో వేసవి కాలంలో తాగు నీరు, గృహ అవసరాలకు ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పథకాలు నిర్మించినా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయకపోవటంతో ఇబ్బంది పడుతున్నామన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

● ఎంపీపీ గడ్డం బాల నాగమ్మ

రొంపిచర్ల, ఏప్రిల్ 16: మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో లక్ష్మీ కుమారి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ముగిసిన దృష్ట్యా ఉపాధి హామీ పనులను ప్రారంభించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు ఇరుగుల మాధవి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు సాయం

చిలకలూరిపేట, ఏప్రిల్ 16: పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పేద పిల్లలకు దుస్తులు, ఆర్థిక సహాయం, ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. పొట్టి వెంకటేశ్వర్లు స్మారకార్థం వారి కుమారుడు పొట్టి శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటా రోషిణి సర్వీస్ సొసైటీలోని 50మంది విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా ఈ సాయం అందజేస్తున్నట్టు ఈ సందర్భంగా శ్రీరాములు తెలిపారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కొల్లా రామారావు, జీ రాఘవులు పాల్గొనగా కార్యక్రమంలో కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆలపాటి వెంకటరావు, కేవీ ఎస్ కృష్ణుడు, అనురాధ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

నాదెండ్ల, ఏప్రిల్ 16: చిలకలూరిపేట-గణపవరం మార్గమధ్యలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని బెల్లంకొండ రాజా (49) అనే వ్యక్తి మృతిచెందాడు. యడ్లపాడు గ్రామానికి చెందిన రాజాకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి వార్షికోత్సవాలతో పాటు పలు కార్యక్రమాలకు రాజా ఈవెంట్ డ్యాన్స్ మాస్టర్‌గా పని చేస్తుంటాడు. సోమవారం అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో యడ్లపాడు నుంచి మోటారుబైక్‌పై చిలకలూరిపేట వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య మల్లేశ్వరి ఫిర్యాదుమేరకు నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో మోటార్ల పడవేత

మతుకుమల్లి (శావల్యాపురం), ఏప్రిల్ 16: మండలంలోని మతుకుమల్లి గ్రామానికి చెందిన రాజారపు ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, కొండారు కోటయ్యలు వారి పొలాల్లో నీటి అవసరాల నిమిత్తం రెండు బావులకు ఏర్పాటు చేసుకొన్న మూడు నీళ్ళ మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి బావుల్లోకి పడేశారు. మంగళవారం ఉదయాన్నే పొలాలకు వెళ్ళిన బాధితులు నీళ్ళమోటార్లు కనిపించక పోవడంతో వెతుతుండగా బావుల్లో నీళ్ళ మోటర్లు పడేసి ఉండటాన్ని గమనించారు. మూడు నీళ్ళమోటర్ల విలువ సుమారుగా రూ.75 వేల వరకు ఉంటుందని బాధితులు వాపోయారు. రాజకీయకక్షలతో తమను ఆర్థికంగా దెబ్బ తీసేందుకే నీళ్ళ మోటర్లను గుర్తుతెలియని వ్యక్తులు బావుల్లో పడవేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

యడ్లపాడు, ఏప్రిల్ 16: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు మంగళవాం అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన కీర్తి రాంబాబు, లింగారావుపాలెం గ్రామానికి చెందిన ఒంటిపులి అంకమ్మరావులు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు నిర్వహించారు. రాంబాబు వద్ద 22 క్వార్టర్ మద్యం సీసాలు, అంకమ్మరావు వద్ద 10 క్వార్టర్ సీసాలను గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పాఠకుల సంఖ్య పెరిగేలా చూడాలి

● జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బరత్నమ్మ

యడ్లపాడు, ఏప్రిల్ 16: గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య పెరిగేలా చూడాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బరత్నమ్మ ఆదేశించారు. మంగళవారం గుంటూరు నుంచి చిలకలూరిపేట వెళుతూ మార్గమధ్యలో యడ్లపాడు గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రంథాలయంలోని వసతులను పరిశీలించారు. గ్రంథాలయానికి వస్తున్న పాఠకుల సంఖ్య, అందుబాటులో ఉన్న పుస్తకాల వివరాలను గ్రంథాలయ అధికారి చేవూరి అంజమ్మను అడిగి తెలుసుకున్నారు. పాఠకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం చిలకలూరిపేట బయలుదేరి వెళ్లారు.

తెలుగు సాహిత్యంలో నాటకం ఉత్తమమైంది

● ఏఎన్‌యూ విశ్రాంతి అసోసియేట్ ప్రొఫెసర్ భూసురపల్లి

నరసరావుపేట కల్చరల్, ఏప్రిల్, 16: తెలుగు సాహిత్యంలో నాటకం అత్యంత ఉత్తమమైనదని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం పల్నాడు కళాక్షేత్రంలో జరిగిన తెలుగు నాటకరంగ దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాహిత్యంలో కథ, కథానిక, కథాంశం మొత్తాన్ని రంగరించి రచయిత యొక్క ఉద్దేశ్యాన్ని ప్రపంచానికి తెలియజేసేది ఒక్క నాటకమేనని తెలిపారు. తెలుగు సాహిత్యం నాటకరంగానికి ఎంతో రుణపడి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనాథ సాహితీ పరిషత్ నిర్వహించింది. కాగా కార్యక్రమంలో సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ రామిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, రంజిత్ కుమార్, షేక్. బాజి మస్తాన్, రత్నాకరం రాము, బాబు, జాలయ్య గోపిచంద్, పి. సత్యనారాయణ రాజు, ఈపూరి వెంకటరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పౌరాణిక నటులు వెంకటరెడ్డి, అంజిరెడ్డిలను నిర్వాహకులు సన్మానించారు.